బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

విశాలాంధ్ర-పలాస: బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారుల నెత్తిన పెట్టిన భారాలకు వ్యతిరేకంగా పోరాడుదామని ప్రజా సంఘాల నాయకులు ప్రతిజ్ఞ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సంఘాల పిలుపులో భాగంగా గురువారం కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద సాముూహిక ప్రతిజ్ఞ దినం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు యన్ గణపతి, సిపిఐ యం యల్ లిబరేషన్ నాయకులు తామాడ సన్యాసిరావు, ఏఐవైయఫ్ నాయకులు సీహెచ్. రవి, పీడీఎస్‌యూ నాయకులు యం వినోద్ ఏపీ రైతు సంఘం నాయకులు టి. అజయ్ కుమార్, ఏఐకేఎం నాయకులు ఎం. రామారావులు మాట్లాడుతూ ప్రజలు మోయలేని విధంగా విద్యుత్ భారాలు మోపి, ఆధాని స్మార్ట్ మీటర్లు పెట్టి కార్పొరేట్లకు ఊడిగం చేస్తుంటే విద్యుత్ అమర వీరుల స్ఫూర్తితో 2020 నాటి పోరాటంలా మరో విద్యుత్ పోరాటం చేయక తప్పదని హెచ్చరించారు. ట్రూ అప్ చార్జీలు తగ్గించాలని, ఇప్పటికే పెంచిన సర్ చార్జీలు, ఇందనపు చార్జీలు వసూళ్ల ఆపాలని, ఇది వరకే చేసిన దాన్ని సబ్సిడీ గా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు టి రాజు, జి రాజారావు, జె సంతోష్,రైతు కూలీ సంఘం నాయకులు వంకల పాపయ్య, ఏఐసీసీయు నాయకులు పి నాగేశ్వరావు, కె దుష్యంత్,పి కె యస్ నాయకులు కె పురుషోత్తం,ఏ ఐ వై యఫ్ నాయకులు సంతోష్, సాయి, వల్లభరావు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలను వృధా కానివ్వం

వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిజ్ఞ దినోత్సవం

విశాలాంధ్ర-నరసన్నపేట: ప్రజా సమస్యలపై అమరులు చేసిన త్యాగాలను వృధా కానివ్వమని సిపిఎం, జిల్లా కార్యవర్గ సభ్యులు, గంగరాపు సింహాచలం, సిపిఐ, జిల్లా కార్యవర్గ సభ్యులు, కొన్న శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక కళాశాల ఆవరణలో వామపక్షాల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు, సింహాచలం, శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణలో భాగంగా గత 25 సంవత్సరాల క్రితం భారీగా పెంచిన విద్యుత్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ, ఉమ్మడి హైదరా బాద్‌లో నిర్వహించిన ప్రజా ఉద్యమంపై నేటి ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు ప్రభుత్వం జరిపిన పోలీస్ కాల్పుల్లో ప్రా ణాలు కోల్పోయిన రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి త్యాగాల స్ఫూర్తితో ప్రజా పోరాటాలపై ఉద్యమాలు చేస్తామన్నారు. అలాగే టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజలకిచ్చిన వాగ్దానాలను మరి చి, నేడు అధి కారంలోకి వచ్చిన తర్వాత ట్రూ అప్ ఛార్జీల పేరుతో స్మార్ట్ మీటర్లు బిగించటం సరికాదన్నారు. వైసిపి ప్రభు త్వ హాయాంలో స్మార్ట్ మీటర్లు బిగిస్తే వాటిని బద్దలు కొట్టండని చెప్పిన లోకేష్, ఈ రోజు స్మార్ట్ మీటర్లును అడ్డుకుంటున్న వారి వీపులు బద్దలు కొడుతున్నారని విమర్శించారు. పాతికేళ్ళ క్రితం విద్యుత్ సంస్కరణలో భాగంగా జిల్లాలో నరసన్నపేట, తూలుగు సబ్-స్టేషన్ల నుండి విద్యుత్ పంపిణీ ప్రైవేటీ కరించాలని టిడిపి ప్రయత్నిస్తే అడ్డుకున్నామని, నేడు స్మార్ట్ మీటర్లు వ్యవసాయ, వాణిజ్య రంగాలకు కనెక్షన్లు బిగిస్తున్నారని, వీటిని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరా రు. ఈ కార్యక్రమంలో వామ పక్షాల నాయకులు, నెయ్యిల నారాయణరావు, రేవల్ల సురేష్‌బాబు, ఎన్‌టి వి.మధుసూధనరావు, కర్ణవీరుడు, భాస్క రరావు, కోతి శ్రీనివా సరావు, ఆదిలక్ష్మీ, మన్మధరావు, తిరుపతి, కాల నర్సింహులు, లవుడు పాల్గొన్నారు.

దానంలో.. అన్నదానం వేరయా

సీనియర్ జర్నలిస్ట్ మల్లేశ్వరరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: అన్నదానం మహా దా నమని, దానంలో.. అన్నదానం వేరని, పది మంది కడుపు నింపటంలో ఆ ఆనందమే వేరని, సీనియర్ జర్నలిస్ట్ ఎంవి. మల్లేశ్వర రావు గురువారం అన్నారు. స్థానిక గొంటివీధి పట్టణ పేదల నిర్మూలన వ్యవస్థ (నైట్ షెల్టర్)లో నిరశ్రాయులకు, ఎంవి.మల్లే శ్వర రావు అన్నవితరణ చేపట్టి మాట్లాడుతూ నా జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ రోజు నైట్ షెల్టర్‌లో తల దా చుకుంటున్న నిరుపేదలకు అన్నదానం చేయటం ఆనందంగా ఉందని, ప్రతి సంవత్సరం నా జన్మదినాన్ని ఇక్కడే జరుపుకుంటున్నానని తెలిపారు. వీరికి వీరుతప్పితే, వేరే ప్రపంచం లేదని, ఎవరూ లేక ఒంటరిగా జీవించటం కష్టతరమని, మన ఇంటిలో జరిగే కొన్ని వేడుకలను వీరితో కలసి జరుపుకుంటే వారి కి ఆసరాగా మనమున్నామనే భావన కలుగుతుందన్నారు. ప్రతీ రోజు ఎవరో ఒకరు వచ్చి, ఆహారం అందిస్తా రని వేచి చూస్తుంటారని, ప్రభుత్వం వీరికి అండగా నిలిచి, ఇక్కడ కనీస వసతిసౌకర్యాలను అందించాల న్నా రు. దయచేసి తల్లితండ్రులను, కుటుంబ సభ్యులను కడవరకు విడిచిపెట్టకండని భావోద్వే గంతో అన్నారు. అన్నవితరణలో చౌదరి సత్యన్నారాయణ, బాడీ బిల్డర్ విజయకుమార్, ఉర్లం శివతేజ, నైట్ షెల్టర్ అభాగ్యులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటిన్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమీపంలో అన్నా క్యాంటిన్ నిర్మాణానికి ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి గురువారం భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన అన్నా క్యాంటిన్ భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయటం జరుగుతుందని తెలిపారు. అలాగే పేద కుటుంబాలకు చెందిన వారి ఆకలిని తీర్చేందుకు అన్నా క్యాంటిన్ ఏర్పాటు చేస్తున్నామని, క్యాంటిన్ నిర్మాణం పూర్తయిన తర్వాత ఎంతో మంది కూలీలు, పేదలు క్యాంటిన్ ద్వారా లబ్ధి పొందుతారని, పట్టణంలో అన్నా క్యాంటిన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, టి.సత్యన్నారాయణ, ఎంపిడిఓ, కె.వేంకటేశ్వర ప్రసాద్, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్, రోణంకి కృష్ణంనాయుడు, ఎఎంసి ఛైర్మన్, పాగోటి ఉమామహేశ్వరీ, పొందరి కుల రాష్ట్ర ఛైర్మన్, దామోదర నరసిం హులు, పిఏసియస్ అధ్యక్షులు, ఈశా కామేశ్వరరావు, మేజర్ పంచాయితీ వైస్ ఛైర్మన్, సాసుపల్లి కృష్ణబాబు, వార్డు మెంబర్లు, బతకల సంతోషి, బోయిన సతీష్, గొలివి రామారావు, టిడిపి నాయకులు, ధర్మాన తేజ్‌కుమార్, గొద్దు చిట్టిబాబు, శిమ్మ చంద్రశేఖర్, కత్తిరి వెంకటరమణ, కింజరాపు రామారావు, సరివల్లి మధుసూధనరావు, బలగ భారతి, పుచ్చల కల్పన, అడపా చంద్రశేఖర్, పూతి రమణ. కోల రాము, రావాడ గణపతిరావు, మల్లా భూలక్ష్మీ. బతకల గోపి పాల్గొన్నారు.

విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ దినం జరపాలి

విశాలాంధ్ర-సోంపేట: విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ దినం జరపాలని వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) అధ్వర్యంలో గురువారం కంచిలి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద బసీరబాగ్ విద్యుత్ అమరవీరులకు నివాళులు అర్పిస్తూ ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమములో సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి నాయకులు లండా వెంకటరావు మాట్లాడుతూ బషీరబాగ్ ఉద్యమం స్ఫూర్తితో నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారం మోపే కొత్త విద్యుత్ సంస్కరణలపై ఉద్యమించాలని అన్నారు. అధానితో కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయలని అన్నారు. అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులు సాలిన నారాయణస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు ఆపాలని లేని పక్షంలో భసీరాబాగ్ విద్యుత్ ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమించి పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ నాయకులు అయినింటి లోకనాథం, జన్ని సోమేష్ , కర్తలి చిరంజీవి పాల్గొన్నారు.

విద్యుత్ సంస్కరణలు నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర-టెక్కలి: 2000 సంవత్సరంలో ఆగస్టు 28న విద్యుత్ చార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా హైదరాబాద్ బషీర్బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన కామ్రేడ్ రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి లకు నివాళులర్పిస్తూ టెక్కలి కార్యాలయంలో సిపిఎం కార్యకర్తలు ప్రతిజ్ఞ చేపట్టారు. అనం తరం కొల్లి యల్లయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ప్రపంచ బ్యాంకు ఆర్థిక విధానాలు అవలంబిస్తూ నాటి తెలుగు దేశం పార్టీ విద్యుత్ సంస్కరణలు చేపట్టి, ప్రజలపై భారాలు వేసే కార్యక్రమం చేపట్టిందిని, ఆ తరువాత వచ్చిన వైసీపీ పార్టీ కూడా అవే విధానాలు కొనసాగించిందిని, నాటి ప్రతిఘటన వలన సంస్కరణలు వేగం తగ్గినప్పటికీ, నేడు ప్రైవేటీకరణ విధానాలుతో ప్రజలపై విద్యుత్ చార్జీలు పెరుగుతుందని మండే పడ్డారు. గావున స్మార్ట్ మీటర్లు పెట్టరాదని, ట్రూ ఆఫ్ సర్దుబాటు చార్జీలు వసూలు నిలిపివేయాలని, సర్దుబాటు చార్జీల విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంబూరు షణ్ముఖరావు, బగాది వాసుదేవరావు, ధర్మారావు, ఆవుల వేణుగోపాలరావు, యన్ చంద్ర మౌళి, యు.లక్ష్మణరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఏఎంసి చైర్మన్ ను పరామర్శించిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్

విశాలాంధ్ర-లావేరు: లావేరు పంచాయతీ కి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు ఎచ్చెర్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇనపకుర్తి తోటయ్య దొర ను ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వర రావు పరామర్శించారు. ఇటీవల ప్రమాదవశాత్తు తోటయ్యదొర గాయపడ్డారు. ఎమ్మెల్యే తో పాటు ముప్పిడి సురేష్, లంక శ్యామలరావు, కుమారాపు రవికుమార్, పిసిని జగన్నాథం నాయుడు, ముక్కు ఆదినారాయణ మరియు లావేరు మండల నాయకులు ఉన్నారు.

ఎరువులు పంపిణీలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడండి

వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: జిల్లాలో ఖరీఫ్ రైతాంగానికి ఎరువులు కొరత లేకుండా పటిష్టవంతమైన చర్యల చేపట్టాలని యత్రాంగం ఎరువులు అందజేయడంలో వైఫల్యం చెంద వద్దని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారుతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వ్యవసాయ శాఖ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. జిల్లాలో వర్షాలు అలస్యం కావడంతో యూరియాకు డిమాండ్ పెరిగిందని, అందువలన పూర్తిస్థాయిలో ఎరువులు అందించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుం ఉన్న బఫర్ నిల్వగా ఉంచిన 500 మెట్రిక్ టన్నులు కూడా రైతులకు అందించాలని, పంపిణీలో ఇబ్బందులు లేకండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా అవసరాలకు తగ్గట్టుగా ఎరువులు రావాల్సి ఉంటే వాటిని కూడా త్వరితగతిన తెప్పించి, రైతులకు అవసరాలకు అందించాలని అన్నారు. జిల్లాకు వచ్చిన ఎరువులు, పంపిణీ చేసిన వివరాలను మంత్రి కి వివరించిన వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. నేరుగా వ్యవసాయ శాఖ కమీషనర్‌తో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి జిల్లాకు ఇంకా రావాల్సిన ఎరువులు తక్షణమే పంపించాలని ఆదేశించారు. రైతులు ఆందోళ చేందాల్సిన అవసరం లేదని అవసరమైన మేరకు ఎరువులు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడీ త్రినాధరావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్లొన్నారు.

మరో విద్యుత్ పోరాటం ఆవశ్యం : వామపక్షాల నాయకులు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: పాలక ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు పెంచి సామాన్య ప్రజలను దోచుకుంటున్నారని, విద్యుత్ పోరాటంలో అమరవీరుల స్ఫూర్తితో మరో విద్యుత్ పోరాటం అవసరమని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ లు అన్నారు. 2000 సంవత్సరంలో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో బషీర్బాగ్ కాల్పులలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిల పోరాటాన్ని తలుచుకుంటూ వారికి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు, ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు స్మార్ట్ మీటర్ల బద్దలు కొట్టాలని ప్రస్తుత మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారని, అధికారం చేపట్టిన తర్వాత ఆదాని స్మార్ట్ మీటర్లు బిగించడం మోసం కాదా అని ప్రశ్నించారు. టైం ఆఫ్ ది డే విధానం పేరుతో పగలు ఒక రేటు, రాత్రి ఒక రేటుత, చలికాలం, వేసవికాలం అంటూ ఒక్కొక్క రేటు విధించడం సబబు కాదన్నారు. ఇప్పటికే విద్యుత్ బిల్లులతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. స్మార్ట్ మీటర్లు చాలా రాష్ట్రాలు వ్యతిరేకించాయని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మోడీ మెప్పుకోసం విద్యుత్ మీటర్ల కు ఓకే చెప్పిందన్నారు. రెండు కోట్ల మీటర్లు పెట్టి 25 వేల కోట్ల భారం ప్రజలపై వేయనుందని, స్మార్ట్ మీటర్ల బిగింపు ఉపసంహరించు కోకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బొత్స సంతోష్, సిపిఎం నాయకులు బవిరి కృష్ణమూర్తి, కే.మోహన రావు పలు వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వాలంబన కోసం కూటమి ప్రభుత్వం ధ్యేయం

ఎమ్మెల్యే ఎన్ఈఆర్, ఎంపీ కలిశెట్టి

విశాలాంధ్ర-రణస్థలం: మండల కేంద్రం లో ఉన్న జీకె కన్వెన్షన్‌లో నియో జకవర్గం మహిళలు ఏర్పాటు చేసిన స్త్రీ శక్తి పథకం అందించిన ముఖ్య మంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ ఈ ఆర్), విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడుతూ మహిళల అభి వృద్ధితోనే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యమవు తుందని,మహిళా అభివృ ద్ధికి దోహదం చేసేవిధంగా ప్రభుత్వం రూపొందించినదే 'స్త్రీ శక్తి' పథకమని, సూపర్ సిక్స్‌లో ఇప్పటికే ఐదు పథకాలను అమలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం కోసం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అనేక పథకాలకు రూపకల్పన చేసిందని, ప్రధాని నరేంద్ర మోడీ, ఉప ముఖ్యమంత్రి పవన్ క ళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆడపడుచులకు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని, ఆడపడుచుల ఆశీర్వాదం కూటమి ప్రభుత్వంపై ఉండాలని కోరారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా యుడు చిత్రప టానికి మహిళా మణులుతో కలిసి పాలాభిషేకం నిర్వ హిం చారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన పలువురు మహిళలు ఎన్డీ యే కూటమి ప్రభుత్వం స్త్రీల కోసం అందిస్తున్న పథకాలను వివ రిస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక్ కార్పొ ఒషన్ డైరెక్టర్ గురజాపు రాము, డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ భువనేశ్వరావు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌కు గురై రైతు మృతి

విశాలాంధ్ర -వలాన: మండలం గోపాలవురం గ్రామానికి చెందిన యవ్వారి వైకుంతరావు(52) గురువారం విద్యుత్ షాక్ కు గురై మృతి చెందారు. వైకుంతరావు గ్రామానికి ఆనించి ఉన్న తన పొలంలో ఎరువులు జల్లేందుకు వెళ్లగా విద్యుత్ వైరు తెగిపడి ఉండడాన్ని గమనించకుండా అ వైపుగా వెళ్లడంతో విద్యుత్ ఘాతానికి గురై మతి చెందాడు. వైకుంతరావుకు భార్య ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమార్తెకు వివాహం కాగా, కుమారుడు ఇతర ప్రాంతంలో ఉద్యోగం చేస్తున్నట్లు తెలుస్తుంది. వైంకుతరావు మృతితో గ్రామంలో విషాద చాయలు నెలకొన్నాయి.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

పలాస బార్ అధ్యక్షులు ఫయాజ్ అహ్మద్(గని)

విశాలాంధ్ర-పలాస: చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని పలాస బార్ అసోసి యేషన్ అధ్యక్షులు మహమ్మద్ ఫయాజ్ అహ్మద్(గని) అన్నా రు. గురువారం విద్యా వాహిని జూని యర్ కళాశాలలో మండల న్యాయ సేవ సంఘం,పలాస వారి ఆధ్వ ర్యంలో పలాస జూనియర్ సివిల్ జడ్జ్ పలాస సూచనలపై ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సును కళాశాల ప్రిన్సిపల్ పి.తిరుమల రావు అధ్యక్షత నిర్వ హించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ఫయాజ్ అహ్మద్, సీనియర్ న్యాయవాదులు కె. దేవ రాజు, డాక్టర్ కే.లోకేశ్వరరావు, అంది రామకృష్ణ న్యాయవాది పాల్గొని వివిధ చట్టాలపై, గిరిజనులకు గల హ క్కులు గిరిజనుల యొక్క సంక్షేమ పథకాల అమలు అం శాలపై, బాల్యవివాహాల నిషేధం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల బాలికల కు ఏదైనా ఇబ్బంది కలిగినప్పుడు ఉచిత న్యాయ సేవల టోల్ ఫ్రీ నెంబర్ 15100, బాలల రక్షణ ఫోన్ నెంబర్1098, కి ఫోన్ చేసి రక్షణ పొందవచ్చని తెలిపారు. ఈ సదస్సులో కళాశాల అధ్యాపకులు, వి ద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు రైతు అధ్యక్షులుగా దుద్ది రమణ

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండల తెలుగు రైతు అధ్యక్షులుగా దుద్ది రమణ,కార్యదర్శిగా వండి రామారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పొందల కృష్ణారావు తెలియ జేశారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ బెందాళం అశోక్ ఆదేశాలు మేరకు జరిగిన ఎన్నికల్లో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. వీరి ఎంపిక పట్ల ఏఎంసి చైర్మన్ మని చంద్రప్రకాష్, పిఎసిఎస్ అధ్యక్షులు బాసుదేవ్ ప్రధాన్, కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చిన బాబు, మాజీ జెడ్పిటిసి బి రమేష్, ఎస్వి రమణ , సంతోష్ కుమార్ పట్నాయక్, జెడ్ ఆర్ యు సి సి సభ్యులు శ్రీనివాస్ రౌలో, బాసుదేవ్ రౌలో, భీమారావు రౌలో, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందించారు.

పెద్దతామరాపల్లి గణనాధుని ఊరేంపు

విశాలాంధ్ర-నందిగాం: మండలం పెద్దతామరాపల్లిలో చేనేత కార్మికులు విఘ్నేశ్వర ప్రతిమలను తమతమ భజన మందిరాలలో ప్రతిష్టించేందుకు బుధవారం గ్రామ పుర వీధుల్లో ఘనంగా ఊరేగించారు. దివంగత కరుకోల రామన్న మాస్టారు ఇంటి వద్ద ప్రతిమలను పెట్టి అక్కడ ప్రథమ పూజలు నిర్వహించిన అనంతరం భాజభజంత్రీలతో పురవీధుల్లో ఊరేగించి భజన మందిరాలకు తీసుకువెళ్లి పూజలు చేపట్టారు. గత 80ఏళ్ల నుంచి ఈ ఆనవాయితీ కొనసాగి స్తున్నామని శ్రీమల్లేశ్వర,వెంకటేశ్వర భజన మండలిసభ్యులు పేర్కొన్నారు.

స్త్రీ శక్తి విజయోత్సవ సభకు ముస్తాబవుతున్న మైదానం

విశాలాంధ్ర ఆముదాలవలస కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల ముం దు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా స్త్రీ శక్తి పథకాన్ని ఒక ఉద్యమస్ఫూర్తితో అమలు జరిపారు. అందులో భాగంగానే ఇచ్చిన హామీల్లో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసిన నేపథ్యంలో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాత శాల మైదానం ముస్తాబవుతుంది. ప్రభుత్వ పథకాల అమలైన తీరును వివరించేందుకు నియోజకవర్గం లోని మహిళలు, డ్వాక్రా సభ్యులు సుమారు 15 వేల మంది మైదానంలో పాల్గొనే విధంగా సన్న హాల్ చేస్తు న్నారు.

కళాశాల మైదానం ఇప్పటికే ఇటీవల కురి సిన వర్షాలకు బురదమయం కావడంతో యుద్ధ ప్రాతిపది కన తిను అయిపోయిందా కాంట్రాక్టర్ ద్వారా బురద ను తొలగించి క్రషర్ బుగ్గి వేస్తున్నారు.30వ తేదీ శని వారం కళాశాల మైదానం లో జరిగే స్త్రీ శక్తి విజయో త్సవ సమావేశం నియోజకవర్గస్థాయి లో జరుగు తుంది. ప్రభుత్వ కార్యకలాపాలు జరిగిన నాడు మైదా నాన్ని బాగు చేసి తరువాత విడిచిపెట్టడంతో సరైన పర్యవేక్షణ లేక అధ్వానంగా తయారవుతుంది. విక్రమాలకు పూర్తయిన తర్వాత పాతశాల విద్యార్థుల క్రీడలకు ఉపయోగపడేలా మైదానాన్ని తయారు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

టూరిజం అభివృద్ధికి స్థల పరిశీలన

విశాలాంధ్ర, ఎచ్చెర్ల, మండలం బొంతలకోడూరు పంచాయతీ పాతదిబ్బలపాలెం సముద్రతీరంలో కోస్టల్ జోన్ అభివృద్ధికి పర్యాటక శాఖకు కేటాయించిన 5 ఎకరాల స్థలాన్ని ఆర్డీవో కె.సాయిప్రత్యూష గురువారం పరిశీలించారు. శ్రీకాకుళం నగరానికి సమీపంలో ఉన్న ఈ సముద్రతీరాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.గోపాల్, ఏవో వి.రాజేశ్వరరావు, స్థానిక సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబు, మాజీ సర్పంచ్ మాడుగుల వీరభద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర -వలాన: పలాస రైల్వే స్టేషన్ పరిధిలో గల తిలారు - హరిచంద్రపురం డౌన్లైన్ లో బడ్డీపేట సమీపంలో సుమారు 55 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి రైలు క్రిందపడి మృతి చెందాడు. మృతుడు తెల్లని ఖద్దరు బనీను, ఎర్రని తువ్వాలు, నీల ము, తెలుపు, నలుపు రంగు గడులు కలిగిన లుంగీ ధరించి ఉన్నారు. మృతుడు ఈ పరిసర ప్రాంతాల వ్యక్తి అయి ఉండవచ్చునని స్థానికులు భావిస్తున్నారు. మృతుడు తల తెగి గుర్తించలేని విధంగా ఉంది శరీరం లైను ప్రక్కన పడి ఉంది. ఈ మేంకు పలాస జి.ఆర్.పి. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పత్యేకంగా అంబులెన్స్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-కవిటి: నిరుపేద మరణిస్తే ఆ మృతదేహాన్ని ఇంటికి తీసుకుని వెళ్లడానికి అంబులెన్సు లేక పోవడం బాధాకరంగా ఉం దని ఈ మేరకు ప్రత్యే కంగా అంబులెన్స్ ఏ ర్పాటు చేయాలని హనుమాన్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సభ్యులు అనిల్ (ఎన్ఆర్ఐ) ఒక ప్రకటన ద్వారా కోరారు. రాష్ట్రంలో 108, 104 అంబులెన్స్ ఉన్నాయని, ప్రజలకు మంచి సర్వీసులు అంది స్తున్నాయని అనిల్ (ఎన్ఆర్ఐ) పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించి ప్రత్యేక అంబు లెన్సు ఏర్పాటు చేయాలని హనుమాన్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ తరపున కోరుకున్నట్లు పేర్కొన్నారు. నిరుపేదలు డబ్బులిచ్చే పరిస్థితి ఉండరని, మృతిదేహాన్ని ఇంటికి వరకైనా సాగనంపే విధంగా చూడాలని ఆయన కోరారు. ప్రతి ఒక మండలంలో కూటమి ప్రభు త్వం అంబులెన్సు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు.

నిత్యవసరాలు పారదర్శక పంపిణీకే స్మార్ట్ కార్డు

కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ 'తమ్మినేని'

విశాలాంధ్ర -ఆముదాలవలస: ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభు త్వం అందించే నిత్యవసరాలు పక్కదారి పట్టకుండా పారదర్శకంగా లబ్ధి దారుకు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం క్యూ ఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రైస్ కార్డులను అందించడం జరుగుతుందని కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. గురువారం తొగరాం సచివాలయ పరిధిలోని లబ్ధిదారులకు స్మార్ట్ రైస్ కార్డులను అందించి మాట్లాడారు. పట్టణంలో పలు పంపిణీ కేంద్రాల్లో డీఎస్ఓ సూర్య ప్రకాశరావు పాల్గొ న్నారు. అవకతవ కలను అరికట్టేందుకు అరికట్టేందుకు కుటుంబ సభ్యులను జోడించి వారి క్యూఆర్ కోడ్ తో కొత్త కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఆర్సి పేటలో సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి, ఎంపిటిసి ప్రతినిధి లక్ష్మీనారాయణ లబ్ధిదారులకు కార్డులు అందించా రు. 12వ వార్డులో పట్టణ మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత ఆధ్వర్యంలో కార్డులు పంపిణీ జరి గింది. ఊసవానిపేటలో ఇంజరాపు విశ్వనాథం ఆధ్వ ర్యంలో స్మార్ట్ ప్రైస్ వర్క్ అందించారు. ఈ కార్యక్ర మంలో ఆయా గ్రామ వార్డు ఇన్చార్జిలతోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువులు దుకాణాలపై విజిలెన్స్ దాడులు

విశాలాంధ్ర-జలుమూరు: మండల కేంద్రం సారవకోట అలుదు గ్రామంలో ఎరువులు దుకాణాలపై శ్రీకాకుళం చెందిన విజిలెన్స్ అధికారులు గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించి రికార్డులు పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఎరువులు ఇబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత వ్యాపారంపై ఉందని అన్నారు. ఇటువంటి అవకతవకలు పాల్పడిన చర్యలు తప్పవని ఆయన వా రికి హెచ్చరించారు. ఇటువంటి దుకాణాలపై దాడులు నిర్వహి స్తున్నామని రైతులకు అన్యాయం జరిగితే క్షమించమని అన్నారు.

ఏపీ మెగా డీస్సీలో 5ఉద్యోగాలకు ఎంపికైన మహిళ

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: శ్రీకాకుళం జిల్లాలోని సరుబుజ్జిలి మండలం మతలబు పేట గ్రామానికి చెందిన చింతాడ రాధాకుమారి ఏపి. మెగా డీఎస్సీలో 5 ఉద్యోగాలు సాధించి యువతకి ఆదర్శంగా నిలిచారు. ఉపాధ్యాయ వృత్తి అంటే మక్కువైన ఈమె 2019లో గ్రామ సచివాలయం ఉద్యోగాల లో మహిళా పోలీస్ గా ఎంపికై విధులలో చేరి కొద్దిరోజులకే ఆ ఉద్యోగాన్ని వదిలి ఇద్దరు పిల్లలతో సంసారాన్ని నెట్టికొస్తూ తన భర్త సహాయంతో తన యొక్క ప్రిపరే షన్ను కొనసాగించారు. తాజాగా ప్రకటించిన ఏపీ మెగా డీఎస్సీ ఉద్యోగాలలో ఎస్. జి. టీ. విభాగంలో 14 వ ర్యాంక్ ను (చిత్తూరు నాన్‌లోకల్), శ్రీకాకుళం జిల్లాలో ఎస్. ఏ. తెలుగు లో 23 వ ర్యాంక్ ను, ఎస్. ఏ. సోషల్ 39 వ ర్యాంక్ ను, టి. జి. టీ. సోషల్ లో 77వ ర్యాంక్ ను, టి.జి.టీ. తెలుగులో 113వ ర్యాంకును సా ధించడం జరిగిందని తన కుటుంబీకులు తెలిపారు. ఈమె భర్త కూన లింగమ్ నాయుడు హైదరాబాదులో ఎల్‌ఐసి ఏజెంట్‌గా పని చేస్తూ, తన చదువుకు అన్ని విధాలుగా సహకరించారని ఈమె తెలి పారు. ఈమె తన గృహ జీవితాన్ని కొనసాగిస్తూ ఇద్దరు పిల్లలతో ఇన్ని ఉద్యోగాలకి ఎంపిక అవ్వడం పట్ల తన కుటుంబ సభ్యుల ఆనందాన్ని వ్యక్తపరిచారు.

కూరాకుల వీధిలో చిన్నారులు గణపతి విగ్రహం ఏర్పాటు

విశాలాంధ్ర-జలుమూరు: మండల కేంద్రం సారవకోట కూరాకుల వీధిలో ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వినాయక చవితి పర్వదిన సందర్భంగా వినాయక విగ్రహాన్ని మండపంపై ఏర్పాటు చేశారు. ఉదయం ఊరేగింపు సాయంత్రం భజన కార్యక్రమం రెండు పూటలు పురోహితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుని మండపం ముందు బుధవారం రాత్రి చిన్నారులు నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. అదేవిధంగా మండలం కరణాల వీధి, కొత్తపేట, రెల్లి వీధి పలు గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేశారు. జలుమూరు మండలం చల్లవానిపేట జంక్షన్ ఇతర పలు గ్రామాల్లో అంగరంగ వైభవంగా వినాయక ఉత్సవాలు జరుపుకున్నారు.

కొత్తూరులో ఘనంగా వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర. కొత్తూరు. ఆదిదేవుడు శ్రీ వినాయక చవి తి వేడుకలు ఘనంగా జరిగాయి.ప్రజలు.భక్తి శ్రద్ధలతో పూజా పుష్పాల ఉండ్రాలుతో. ఘననాధుని కొలిచారు వి ద్యుత్తు దీపాలతో వినాయక మండపాలు కళకళలాడుతు న్నాయి. ప్రజలు తమ ఇంటి వద్ద ఘననాధుని ప్రతిమలు ఏర్పాటు చేసి పూజాలు చేసి వినాయక వ్రత కథను ఆల పించారు

గులివిందల పేట గణనాథుని దర్శించుకున్న మాజీ ఎంఎల్ఏ రెడ్డి శాంతి

మండలం ఒంద్రుజోల పంచాయతీ గులివిందలపేటలో గణేష నవ రాత్రులలో భాగంగా వైఎస్ ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి స్థానిక నాయకులు పి.ఏ. సి.ఎస్ .మాజీ చైర్మన్. చింతాడ సూర్యనారాయణ తదితరులతో కలసి దర్శించుకున్నారు. కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి దుశ్శలువతో సత్కరించి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

ఆకట్టుకున్న వినాయక మండపం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మండలంలో గరుడభద్ర గ్రామంలో నిర్వహిస్తున్న వినాయక చవితి పూజా మండపం భక్తులకు ఆకట్టుకుంది. ఈ మండపాన్ని గరుడభద్ర కళాకారులు గౌరీశంకర్ యువజన సంఘం యువకులు తయారు చేసినట్లు స్థానికులు తెలిపారు. చుట్టు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి వినాయకను దర్శించకుంటున్నారు.

కళాకారునికి సన్మానం...

శివసాగర్ బీచ్ సమీపంలో గల శ్రీనీలకంతేశ్వర ఆలయం ప్రాంగణంలో ఉన్న శ్రీఅభయగణపతి ఆలయం దగ్గర వినాయక చవితి సందర్భంగా కళాకారుడు బత్తిని తరిణయ్యకు ఆలయ కమిటీ అధ్యక్షుడు మద్దు కామేశ్వరరావు, కార్యవర్గం ఘనంగా సన్మానం చేశారు. ఈ నందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్దు నాగేశ్వరరావు మాట్లాడుతూ నిరంతరం ఆలయ అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు పువ్వల జోగారావు, రాపాక ధనరాజు, పాలతీర్థపు ఈశ్వరరావు, లండ కోదండరావు, సుదీర్‌లు పాల్గొన్నారు.

నాబార్డ్ ఆధ్వర్యంలో సంత ఏర్పాటు

విశాలాంధ్ర. కొత్తూరు మండలం మెట్టూరు బిట్ 3 గ్రామంలో సర్పంచ్ కోయిలాపు శ్రీనివాసరావు కృషితో నా బార్డ్ అధికారులతో చర్చించి గ్రామ అభివృద్ధి లో భాగంగా రైతులకు, గిరిజనులకోసం సంత ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ స్వప్న ల్ జగన్నాద్ మాట్లాడుతూ ఈ సంత వల్ల. గిరిజన ప్రజలకు రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని ఆయన అన్నారు అలాగే నా వర్క్ డీజి ఎం మురారి మోహన్ బెహరా మాట్లాడుతూ ఈ సంస్థ నుంచి ఇంకెన్నో సౌకర్యాలు కల్పిస్తా మని ఈ సంతను ప్రతి ఒక్కరూ రైతులు గిరిజనులు అలాగే ప్రజలు అందరూ కూడా వినియోగించుకొని ఇంకా ఈ సంస్థ .యొక్క అభివృద్ధికి తోడ్పడాలని ఆయన అన్నారు . డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యం వైఎస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు ప్రసంగించిన ఈ సభలో మండల అధికారులు, మండల నాయకులు పలు గ్రామాల్లో గ్రామ నాయకులు పెద్దలు గిరిజన రైతులు, గ్రామస్తులు పాల్గొనడం

తెలుగు భాష మాధుర్యం అందరూ ఆస్వాదించాలి

విశాలాంధ్ర-టెక్కలి: తెలుగు భాషలోని మాధుర్యం అందరూ ఆస్వాదించాలని కళాశాల ప్రిన్సిపల్ టి గోవిందమ్మ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో గిడుగు రామ్మూర్తి జయంతి పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగు భాషలో ఉన్న విశిష్టత గురించి గొప్పతనాన్ని గురించి విద్యార్థులకు వివరించారు. అన్ని భాషల కన్నా తెలుగు భాష గొప్పదని, సులభంగా నేర్చుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ అధ్యాపకురాలు డాక్టర్ అయ్యంగారి సీతారత్నం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సతీష్ కుమార్, ల్యాక్ పాల్ ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓల్టేజ్ సమస్యను పరిశీలించిన విద్యుత్ శాఖ అధికారి

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని తొలుసూరుపల్లి పంచాయతీ సైనిక నగర్ సమీపంలో విద్యుత్ ఓల్టేజ్ సమస్యలపై ఇటీవల విద్యుత్ శాఖ న్యాయస్థానం పరిధిలో టెక్కలి బిజెపి మండల అధ్యక్షులు జర్జన రాంజీ ఓల్టేజ్ సమస్యపై ఫిర్యాదు చేశారు. ఆ సమస్యపై విద్యుత్ శాఖ అధికారులు స్పందించి బుధవారం విద్యుత్ శాఖ అధికారి ఈఈ మురళీమోహన్ తమ సిబ్బందితో సైనిక్ నగర్ లో ఉన్న పలు వీధులను పలు విద్యుత్ మీటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైనిక్ నగర్ లో ఉన్న ప్రజలు చాలామంది 1కిలో వాట్ పొంది ఉన్నారని, ప్రతి ఒక్కరూ ఏసీలు ఉన్నవారు 3కిలో వాట్ కి, లేనివారు 2 కిలో వాట్ తప్పనిసరిగా మార్చుకోవాలని, లేదంటే ఇలాంటి సమస్యలు తరచూ వస్తాయని విద్యుత్ వినియోగదారులకు వివరించారు. ఓల్టేజ్ సమస్యను త్వరలోనే పరిశీలించి, ఉన్నత అధికారులకు నివేదిక పంపించి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని వినియోగదారులకు తెలియజేశారు. ఆయనతోపాటు విద్యుత్ సిబ్బంది, మండల అధ్యక్షులు రాంజీ, గోపి స్థానిక వీధివాసులు ఉన్నారు.

అనారోగ్య బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

విశాలాంధ్ర-సోంపేట: సోంపేటకు చెందిన పొట్నూరు సాయిరోహిత్ అనే విద్యార్థి కొంత కాలంగా తీవ్ర అనారో గ్యంతో బాధ పడుతున్నాడు. లివర్ సమస్యతో బాధ పడుతున్న రోహిత్‌కు విశాఖపట్నంలోని ప్రైవేట్ వైద్యులు లివర్ మార్పిడి చికి త్సను అందజేశారు. ఇందుకు పెద్ద మొత్తంలో ఖర్చు కావడం పేద కుటుంబానికి పెనుభారంగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో పట్టణ వైశ్య సంఘ నాయకులు, టీడీపీ నాయకులు ఈ సమస్యను ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు. సీఎం కార్యాలయానికి ప్రతిపాదనలు వెళ్లడం, రిలీఫ్ ఫండ్ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో 8లక్షల రూపాయల నిధులు ప్రభుత్వం నుంచి వెంటనే రిలీజ్ అయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కును గురువారం బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అశోక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మద్దు కుమార్, మాజీ జెడ్పీటీసీ సూరాడ చంద్రమోహన్, కోదండరామ ఆలయ కమిటీ చైర్మన్ బీన ఆనంద్, సానా షన్ముఖరావు, మల్లా నాగేశ్వరరావు, చిత్రాడ శేఖర్, బెల్లాన శ్రీకాంత్, బెజ్జో ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

ఐతమ్ లో హ్యాక్ థాన్ కార్యక్రమం

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని స్థానిక ఆదిత్య ఇంజనీరింగ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థులకు గురువారం ఇంటర్నల్ హ్యాకథాన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఆధునిక సాంకేతికతలలో వినూత్న పరిష్కారాలను ప్రదర్శించడానికి ఒక వేదికను అందించింది. ఈ హ్యాకథాన్కి ఇందులో డిజైన్ థింకింగ్, ఐడియేషన్, ప్రోటోటైపింగ్ ఆలోచనలను మెరుగుపరుచుకునేలా చేయబడింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు , కన్వీనర్ ప్రొఫెసర్ సతీష్, ప్రొఫెసర్ బి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వీరంతా విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలు మరియు వ్యాపారోన్ముఖ దృక్పథాన్ని పెంపొందించడం లో,బహుళశాఖల బృందాలు ఎ 1 క్వాంటమ్ కంప్యూటింగ్, ఐఒటి, సైబర్ సెక్యూరిటీ మరియు సస్టైనబిలిటీ వంటి విభాగాలలో ఉత్తమ బృందాలను ఎంపిక చేశారు.

అలరించిన నాట్య ప్రదర్శన

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం మధ్యపుట్టుగ గ్రామంలో శ్రీ శ్రీనివాస యువజన సంఘం మరియు గ్రామస్తులు ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి వినాయక పూజ మహోత్సవ సందర్భంగా బుధవారం రాత్రి ఇచ్ఛాపురానికి చెందిన శ్రీ వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ఆర్టిస్టులతో కూచిపూడి భరతనాట్యం జానపదాలు ఒరియా సంబల్పూరి నృత్యాలు ఆహుతులను అలరించాయి. నాట్య గురువు శృతి పట్నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన అనేక టీవీ చానల్స్ గిన్నిస్ బుక్ శివ నంది అవార్డు బి గ్రేడ్ కళాకారులు 25 మంది నృత్య కళాకారులు కావ్య, శైలు, పూజ, జయ, శ్వేత, మధుశ్రీ, రమ్యశ్రీ, దీపిక, శ్రీ దీక్షిత, నిహారిక, ప్రణవి, హారిక, స్రవంతి, జాహ్నవి, జ్వాలా, జైత్రి, పల్లవి, ఆమని, భవ్యశ్రీ చిన్నారులతో రసవత్తరంగా జరిగిన మహాగణపతి ఐగిరి నందిని భరత వేదమున అదివో అల్లదివో శ్రీహరివాసము కాంతార వరాహ రూపం ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బొండవాణి చెరువు మరమ్మతులు చేసిన యువజన సంఘ సభ్యులు

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండలం అలుదు బొండవాని చెరువు ను అలుదు విజయాంభిక యువజన సేవా సంఘ సభ్యులు గురువారం చెరువుని పరిశుభ్ర కార్యక్రమాన్ని చేపట్టారు. గత కొంతకాలంగా మరమత్తు చేయనందున చిన్నపాటి వర్షానికి నిండి చిన్నపాటి ఎండకి ఎండిపోతుందని గతంలో అనేక ధపాలు దీనిని మరమ్మత్ చేయమని అధికారులు పాలకులు కోరిన కనీస చర్యలు లేవని సంఘ కన్వీనర్ చల్ల ఆనందరావు ఆవేదన వ్యక్తపరిచారు. 15 సంవత్సరాల క్రితం ఆనాటి కలెక్టర్ శ్రీకాంత్ వచ్చి స్వయంగా పరిశీలించి దీన్ని మరమ్మతులు చేయించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారని అయినా జరగలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు దీనిని శాశ్వత మరణం చేపట్టాలని కోరారు. ప్రస్తుత వినాయక నిమజ్జం పలువురు స్వాములు మాల వేసే రోజులు దగ్గరికి వస్తున్నందున దీనిని మరమ్మతులు చేస్తున్నట్లు ఆనందరావు తెలిపారు.

పాఠశాల ఆవరణలో సరస్వతి విగ్రహ ఏర్పాటు

విశాలాంధ్ర-జలుమూరు: మండలం అల్లాడ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం ఉదయం సరస్వతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన అధికర్ల రామారావు దంపతులు ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పురోహితులు వేదమంత్రాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు సిపాన రామచంద్రరావు, ఉపాధ్యాయ సిబ్బంది, స్థానికులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం ఆనందాయకమని అన్నారు.

గిరిజనుల అభివృద్ధికి దోహదపడాలి

విశాలాంధ్ర-నందిగాం: గిరిజనుల అభివృద్ధికి గ్రామ సచివాలయ ఉద్యోగులు, మండల స్థాయి అధికారులు తోడ్పా టునందించాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న ఆది కర్మయోగి శిక్షణా కార్యక్రమాన్ని గురువారం జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం 2047 ఏడాదికి నిర్దేసించిన గిరిజనుల అభివృద్ధికి ఆది కర్మయోగి కార్యక్రమానికి మండలంలోని హర్షబాడ పంచాయతీ సవరలింగుపురం గ్రామం ఎంపిక చేసినట్లు డెప్యూటీ ఎంపీడీవో రాజారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు పి సోమేశ్వరరావు, పలు వురు గిరిజనులు పాల్గొన్నారు.

ఫిషింగ్ హార్బర్ స్థలం సైసఫ్ బృందం పరిశీలన

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మండలం బుడగట్లపాలెం సముద్ర తీరంలో నిర్మించనున్న ఫిషింగ్ హార్బర్ స్థలాన్ని ఏపీ మారిటైమ్, సెంట్రల్ ఫర్ ఇ నిస్టిట్యూట్ ఆఫ్ కోస్టల్ ఇంజనీరింగ్ ఫర్ ఫిషరీ (సీఐసీఈఎఫ్) బృందం గురువారం పరిశీలించారు. గతంలో ప్రతిపాదించిన అంచనాల్లో పలు మార్పులు చోటు చేసుకోవడంతో కొత్తగా రూపొందించిన ప్రతిపాదనలను క్షేత్రస్థాయిలో ఈ బృందం పరిశీలించింది. ఈ కార్యక్రమంలో ఏపీ మారిటైమ్ బోర్డు ఎస్ఈ డాక్టర్ నగేష్, సీఐసీఈఎఫ్ డైరెక్టర్ డాక్టర్ రవిశంకర్, వ సత్స్యశాఖ డీడీ వై. సత్యనారాయణ, ఎల్డీవో రవి, స్థానిక సర్పంచ్ అల్లుపల్లి రాంబాబు పాల్గొన్నారు.

ఒకరిపై కేసు నమోదు

విశాలాంధ్ర-నందిగాం: మండలం కొత్తఅగ్రహారంకి చెందిన బొండేటి తులసయ్య పై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐఐ చిన్నారావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బొండేటి తులసయ్య, సోల దాలయ్య గ్రామంలో ఉన్న చెరువు వద్ద ఇద్దరూ గురువారం పోట్లాడుకున్నారు. దీంతో దాలయ్యకి తులసయ్య కొట్టగా దాలయ్యకి చిన్న చిన్న గాయాలు అవ్వగా పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు తులసయ్యపై ఏఎస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

వైసీపీ హయాంలోనే గ్రామాల అభివృద్ధి : స్థానిక వైసీపీ నేతలు

విశాలాంధ్ర-కవిటి: వైసీపీ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ,ఎమ్మెల్సీ నర్తు రామారావు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం రాజపురం పంచాయతీలో మండల పరిషత్ నిధులు రూ.6 లక్షలతో నూతనంగా నిర్మించిన శ్రీరామ కళా వేదికను ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్‌తో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, కర్రీ గోపయ్య, మండల కోఆప్షన్ సభ్యులు పాండవ చంద్ర శేఖర్ సర్పంచ్ సనపల జానకిరావు, ఎంపీటీసీ సభ్యులు సనపల కృష్ణారావు,ఎంపీటీసీ ప్రతినిధి ప్రియ ఆనందరావు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య, వైయస్సార్ పార్టీ నాయకులు పుల్లట జగదీశ్వరరావు, పుల్లట ప్రసాద రావు, పిరియా కృష్ణారావు, దుద్ది ధర్మారావు, దుద్ది సతీష్, కోలాట ప్రసాదరావు,ప్రియ వైకుంఠ రావు, ఎలమంచి సత్యం,సనపల శ్రీనివాసరావు, మాదిన శ్రీనివాసరావు, పుల్లట రాంప్రసాద్, కడియంసాయి, సప్పు గోపాల్, కడియాలరామారావు పాల్గొన్నారు.

సత్యవరం స్కూల్లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలోని సత్యవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, వకుళ రత్నమాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు గిడుగు రామమూర్తి చిత్ర పటానికి పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సంధర్భంగా విద్యార్థులు అ,ఆ రూపంలో కూర్చొని, కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి, జ్యోతి రాణి, తెలుగు ఉపాధ్యాయురాలు, కె.సుభాషిణి, స్కూల్ ఉపాధ్యాయులు, బి.కేశవరావు, లక్ష్మణరావు, భీమా రావు, ప్రకాష్, లీలారాణి, లక్ష్మీభవానీ, తిరుమల, సింహాచలం, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీ జ్ఞానజ్యోతిలో ఘనంగా గిడుగు రామ్మూర్తి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్‌లో గురువారం తెలుగు భాషా పితామహుడు, గిడుగు రామ్మూర్తి జన్మదిన వేడుకలు స్కూల్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రద్ధాంజలి ఘటిం చారు. అనంతరం తెలుగు భాషా దినోత్సవం రూపంలో విద్యార్థులు కూర్చొని, తెలుగు భాష యొక్క ఔన్నత్యాన్ని తెలియచేసి, విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు, బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యన్నారాయణ, పాగోటి లక్ష్మీ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అందుబాటులో ఎంఎల్ఆర్ నాయుడు డిగ్రీ కళాశాల

విశాలాంధ్ర-నరసన్నపేట: నియోజకవర్గంలోని విద్యార్థులకు ఎం.ఎల్.ఆర్ నాయుడు డిగ్రీ కళాశాల అందుబాటులో ఉంటుందని ఎం.ఎల్.ఆర్ నాయుడు జూనియర్, డిగ్రీ కళాశాలల కరస్పాండెంట్, సెక్రటరీ, డా.ముద్దాడ బాలభూపాల నాయుడు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి డిగ్రీ కళాశాల యందు కొత్త సబ్జెక్టులతో కోర్సులు ప్రారంభించటం జరుగు తుందని తెలిపారు. ఈ విషయాన్ని ప్రతీ ఒక్కరికీ తెలియచేయాలన్న ఈ ప్రయత్నాన్ని, అవకాశాన్ని విద్యా ర్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, అడ్మిషన్లు కొరకు కళాశాలకు వచ్చి, సంప్రదించాలని కోరారు.

వైసిపి మండలాధ్యక్షుడు కడియాల ప్రకాష్ ఉదారత

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండల వైసీపీ మండల అధ్యక్షుడు కడి యాల ప్రకాష్ శిలగాం పంచాయతీ గుజ్జు పుట్టగ గ్రామానికి చెందిన మురపాల దుర్గారావుకు ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. దుర్గారావు గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యం పాలయ్యాడు. ఈ సందర్భంగా గురువారం దుర్గారావు కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అం దజేశారు. గతంలో కూడా ఆయనకు రూ.11 వేల ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొర్రయి గోపాల్, మద్దెల దానయ్య, కడియాల మేఘనాదం, సీపాన నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్జీల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వర పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వినత పత్రాలను అందజేశారు. వచ్చిన వినతలను స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్ మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వం నుంచి నూతన పింఛన్లు మంజూరు చేయాలని అర్జీదారులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, నాలుగు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల బీసీ సెల్ అధ్యక్షునిగా బోయిరి శెట్టి రమేష్

విశాలాంధ్ర-కవిటి: మండల బీసీ సెల్ అధ్యక్షునిగా బోయిరి శెట్టి రమేష్, ప్రధాన కార్యదర్శిగా బేవర ఖగేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు పొందల కృష్ణారావు తెలిపారు. స్థానిక శాస సభ్యులు, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ ఆదేశాల మేరకు ఎన్నిక చేపట్టి వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. వీరి ఎంపిక పట్ల ఏఎంసి చైర్మన్ మని చంద్రప్రకాష్, పిఎసిఎస్ అధ్యక్షులు బాసుదేవ్ ప్రధాన్, మాజీ జెడ్పిటిసి బి రమేష్, కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చినబాబు, ఎస్వి రమణ, సంతోష్ కుమార్ పట్నాయక్, జెడ్ఆర్యుసిసి సభ్యులు శ్రీనివాస్ రౌలో, బాసుదేవ్ రౌలో, భీమారావు రౌలో, మండల తెలుగుదేశం నాయకులు అభినందించారు.

సేవా తత్పరులకు నిరంతర గుర్తింపు : రోటరీ అధ్యక్షా కార్యదర్శులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ప్రజా సేవకు అంకితమై పని చేసిన సేవా తత్పరులకు నిరంతరం సమాజంలో గుర్తింపు ఉంటుందని రోటరీ అధ్యక్ష కార్యదర్శులు వీటి చౌదరి, జే వెంకబాబు అన్నారు. గురువారం అశోక పబ్లిక్ స్కూల్లో 12 నుంచి 15 సంవత్సరాల విద్యార్థులచే ఇంట్రాక్ట్ క్లబ్ అశోక ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేవతో పదిమందికి మార్గదర్శకునిగా నిలవాలని తద్వారా ఉన్నత శిఖరాలు అధిరో హించాలన్నారు. సేవ పరులకు రోటరీ సహాయం నిరంతరం ఉంటుం ద ని రోటరీ గవర్నర్ ఎస్ రాజా తెలిపారు. ఇంటరాక్ట్ క్లబ్ అశోక అధ్యక్షునిగా జే లిఖిత్ సాయి, కార్య దర్శిగా జే నేతాజీ, వైస్ ప్రెసిడెంట్ గా చైత్ర, ట్రెజరర్ గా నవ్య, జాయింట్ సెక్రెటరీగా దేవాన్ష్ సభ్యులుగా మరో 20 మంది కార్యవర్గాన్ని ప్రారంభించారు. ఇంటరాక్ట్ క్లబ్ క్లబ్ సభ్యులను అభినందించారు. సీజనల్ వ్యాధులకు హెూమియో మందులు అందించే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు జలుమూరు రవిబాబు, డైరెక్టర్ శ్యామ్ సుందర్, పొన్నాడ రోషిని క్లబ్ సభ్యులు ఉన్నారు.

కంబిరిగాం భూములు కొనుగోలు నా ద్వారానే జరిగాయి

టీడీపీ నాయకుడు పెంట ఉదయ శంకర్

విశాలాంధ్ర-వలాస: మండలం కంబిరిగాం భూములు కోనుగోలు వ్యవహారం అంతా తన ద్వారానే జరిగిందని, చౌదరి నుంచి ఐదు ఎకరాలు కంబిరిగాం భూమిని కోరాడ శ్రీనివాస్ కొనుగోలులో మద్యవర్తిత్వం వహించానని, అనంతరం ఆ భూములు కొనుగోలులో తనకు ఎటువంటి సంబంధం లేదని టిడిపి నాయకులు పెంట ఉదయ శంకర్ అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోరాడ శ్రీనివాస్ చేస్తున్న వ్యాపారం అంతా దొంగ వ్యాపారమేనని, కంభిరిగాం శ్మశాన భూములపై తాను వివాదాలు సృష్టిస్తున్నాననే ఆరోపణలో నిజం లేదని అన్నారు. వాస్తవానికి అక్కడ కొరాడ శ్రీనివాస్12.73 ఎకరాలు భూములు చౌదరి వద్ద నుంచి కొనుగోలు చేశారని, అందులో నా ద్వారా ఐదున్నర ఎకరాలు, రైతుల వద్ద నుంచి ఐదు ఎకరాలు కొనుగోలు చేశారన్నారు. కంబిరిగాం చౌదరి కుటుంభీకులు స్మశాన వాటికకు 23 సెంట్లు వాటిలో విడిచిపెట్టి విక్రయాలు జరిపారని, అయితే కోరాడ శ్రీనివాస్ ఆ స్థలం ఉన్న చౌదరి కుటుంబీకులకు చెందిన సమాధులు కూలగొట్టడంతో ఇనామ్ దారుడు చౌదరి తనతో పాటు కోరాడ శ్రీనివాస్ పై కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. గత రెండు రోజులు క్రితం కోరాడ శ్రీనివాస్ స్మశాన స్థలం కూడా కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకొని, రిజిస్ట్రేషన్ కు సిద్దపడినట్లు తెలిసిందన్నారు. అదే విదంగా తప్పుడు పత్రాలతో బ్యాంకుల నుంచి కూడా రుణాలు పొందుతున్నారని, ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన దొంగ వ్యాపారం చిట్టా చేటంత ఉందన్నారు. నా భాగోతం భయట పెడతానని, కోరాడ శ్రీనివాస్ హెచ్చరించారని, నా భాగోతాలు, అక్రమాలు ఏమైనా ఉంటే బయటపెడితే దానికి సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని, కోరాడ శ్రీనివాస్ దొంగ వ్యాపారాలు కూడా తొందరలోనే మరి కొన్ని బయటపెడతానని తెలిపారు. కంబిరిగాం శ్మశానవాటిక స్థలం క్రయ, విక్రయాలు సరైన పద్దతి కాదని దానికి నేను ఖండిస్తున్నానన్నారు.

క్వాంటం టెక్నాలజీతో నూతన ఆవిష్కరణలు

- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర, ఎచ్చెర్ల: క్వాంటం టెక్నాలజీతో నూతన ఆవిష్కరణలకు ప్రోత్సహించనున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ఆర్జీయూకేటీ పరిధిలోని శ్రీకాకుళం క్యాంపస్లో క్వాంటం వ్యాలీ అంతర్గత హ్యాకథాన్లో భాగంగా విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టను ఆయన గురువారం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం క్వాంటం టెక్నాలజీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. ఈ ప్రాజెక్టపై విద్యార్థులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్వాంటం కీ డిస్ట్రిబ్యూషన్, స్టేట్ విజువలైజర్, సూపర్డెన్స్ కోడింగ్ కోడింగ్ ప్రోటోకాల్ తదితర ప్రాజెక్టను విద్యార్థులు ప్రదర్శించారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న హ్యాక థాన్లో క్యాంపస్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరచాలన్నారు. క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ కేవీజీడీ బాలాజీ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో అండర్ గ్రాడ్యుయేషన్లో క్వాంటం టెక్నాలజీని బలోపేతం చేస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా వెనర్ డిగ్రీలో 480 మంది ఎంపిక చేసుకున్నారని, దీని కోసం ప్రత్యేకంగా ల్యాబ్ ఏర్పాటుకు ప్రతిపాదించామన్నారు. జాతీయ ర క్షణ, నావిగేషన్, సముద్ర అధ్యయన క్వాంటం సెన్సింగ్ ఫర్ మెరైన్ అప్లికేషన్ను పరిశోధన, ఆవిష్కరణలకు తదితర అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో డాక్టర్ ముని రామకృష్ణ, డీన్ ఎం.శివరామకృష్ణ, ఎప్వో సీహెచ్.వాసు తదితరులు పాల్గొన్నారు.

అధిక ధర పలికిన వినాయకుని లడ్డు

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం ప్రగడపుట్టుగ గ్రామంలో మారేడు దుర్గా కమిటీ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయకుని మహా ప్రసాదం లడ్డును ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ప్రసాదంగా ఉంచిన లడ్డును కమిటీ సభ్యులు వేలంపాట నిర్వహించారు.ఈ మేరకు అదే గ్రామానికి చెందిన బార్ల డిల్లి దంపతులు రూ.22,500 వేలు వేలం పాటలో కైవసం చేసుకు న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బద్ద అప్పా రావు,పూడి భీమారావు, కొర్రాయి వాసు యాదవ్, సుహాసిని, శాంతారామ్, తిలోత్తమ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దతామరాపల్లి దత్త వేదికపై కొలువుదీరిన గణనాధుడు

విశాలాంధ్ర-నందిగాం: వినాయక చవితిని పరస్కరించుకొని మండలంలో ఉన్న రెవెన్యూ గ్రామాల్లో గణనాధుడు బుధవారం కొలువుదీరాడు. నందిగాం, పెంటూరు, కాపుతెంబూరు, పెద్దతామరాపల్లి, హరిదాసుపురం, పెద్దబాణాపురం, బడగాం, కొత్తఅగ్రహారం, దిమ్మిడిజోల, నౌగాం, నర్సిపురం, లభిదాసుపురం, సవరబాణాపురం తదితర పెద్దగ్రామాల్లో వీధికో ప్రతిమ చొప్పున్న ఒక్కో గ్రామంలో ఎ

సారవకోట అంబేద్కర్ కాలనీలో ఉచిత అన్న ప్రసాదం వితరణ

విశాలాంధ్ర-జలుమూరు: మండల కేంద్రం సారవకోట షెడ్యూల్డ్ కులాల కాలనీ అంబేద్కర్ కాలనీలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అక్కడ యువకులు సంయుక్తంగా ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో బచ్చల పృథ్వి, లోపింటి రాము, గుంట ఎర్రయ్య, వాన వీరయ్య పలువురు యువకులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర, ఎచ్చెర్ల, ఎ గణేష్ నవరాత్రి ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అన్ని గ్రామాల్లో వీధివీధిన ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అలాగే సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటుచేశారు.

సిద్ది వినాయక స్వామి సన్నిధిలో కుంకుమ పూజలు.

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం జగతి గ్రామం భావన వీధి సిద్ధి వినాయక యువజన సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి పూజా మహోత్సవంలో భాగంగా సామూహిక కుంకుమ పూజలు కార్యక్రమం చేపట్టారు.భక్తిశ్రద్ధల తో మహిళలు పాల్గొని సామూహిక కుంకుమ పూజలు చేపట్టారు